"ఏమిటలా చూస్తున్నారు?"

"నీ కోసం."

"వొచ్చేశానుగా! బయల్దేరుదామా ?"

"నాకు అభ్యంతరంలేదు. కాని బయటికిచూడు."

"ఏముంది?"

"చూడు. నీకే తెలుసుంది."

"సరే.... అరే! అన్ని మేఘాలు ఒక్కసారి ఎక్కడ్నించి వొచ్చేశాయి ?"

"నాకూ తెలీదు. నువ్వు డ్రెస్సింగ్ టేబుల్ దగ్గరవున్న రెండు నిమిషాల్లోనూ యివి చకచక వొచ్చేశాయి."

"రెండు నిమిషాలని మీ రలాగ చిరునవ్వుతో అననక్కర లేదులెండి.. ఉదయం చెప్తే మీరు వొచ్చేసరికి సిద్ధమై గుమ్మంలో నిలబడి వుండేదాన్ని."

"మర్యాదస్తు లలాగ గుమ్మాల్లో నిలబడి రోడ్డుమీద వొచ్చేపోయే వాళ్ళందరికీ కనిపించరని మా నాయనమ్మ అంటూ వుండేది."

"మమతకీ మర్యాదకీ తేడా వుందని మా అమ్మమ్మ నాతోనూ అందిలెండి! అయినా కొంతమంది మగాళ్ళు రోడ్డుమీద కనిపించిన ఆడవాళ్ళ నందరినీ పట్టి పట్టి చూసి చూసి యింట్లో ఇల్లాలిని కిటికీ దగ్గరకి కూడా రానివ్వరని నాకూ తెలుసును."

"అదీ మీ అమ్మమ్మ చెప్పిందనుకుంటాను."

"కాదు. మీ నాయనమ్మ చెప్పింది."

"ఆవిడ నేను పుట్టే నాటికే స్వర్గానికి వెళ్ళిపోయిందిగా!"

"అయితేనేం? మీతో మాట్లాడినప్పుడల్లా నాకూ రెండు మాటలు చెప్తూనే వుంటుంది."

"లేకపోతే ఏమంటానోనని భయం."

"అవును! నేనంటే అందరికీ భయమే మరి!"

"కాదా? అందుకే ఈ కారుమబ్బులిలాగ కమ్ముకున్నాయి!"

"కాదులే శారదా! మామూలుగా గంట పట్టే తయారుకు అమ్మాయిగారు ఏభై నిమిషాల్లోనే ముగించారని వార్త వెళ్ళి అది



ఇచ్ఛాపురపు జగన్నాథరావు

నిజమేనా అని చూడ్డానికి వొచ్చాయి."

"అలా మీకు ఉత్తరం వొచ్చింది కాబోలు!"

"ఏమో! కాని అదిగో చూడు! చినుకులు మాత్రం వొస్తున్నాయి."

"చినుకులేం కర్మ! వర్షమే వొచ్చింది. నయమే. బయట ఆరేసిన బట్టలు తీసి లోపల పడేశానుగానీ లేకుంటే అవికూడా తడిసిపోను!"

"బట్టలు తడిస్తే యేంలే! అటు మీ ఫ్రెండు పార్వతిని చూడు - పిల్లలకోసం యెంత ఆత్రంగా చూస్తోందో!"

"అవును పాపం చిట్టీ, చిన్నీ యింకా వొచ్చినట్టులేదు. స్కూల్లో ఏదో ఫంక్షనట. ఇందాక చెప్పింది."

"పాపం!"

"అలా ఏమీ బాధ పడొద్దులెండి. వాళ్ళాయన వెళ్ళి పిల్లల్ని టాక్సీలో తీసుకొస్తారు."

"ఎటొచ్చీ ఆయనకి జ్ఞాపకం వుండాలి అంతే."

"ఇంట్లో యెలా వున్నా. పిల్లలమీద ఆయనకి మక్కువ ఎక్కువేలెండి..."

"మందర-యింట్లోనూ బాగానే వుండేవాడుగా! నాకు జ్ఞాపకం వుంది పార్వతీ చాలా సరదా అయిన మనిషి. ఎందుకిలాగ మారిపోయాడో!"

"మగవాళ్ళు మారిపోడానికి పెద్ద కారణం అక్కర్లేదు లెండి...."

"పెళ్ళయిన కొత్తలో పార్వతి చాలా బాగుండేది...."

"మీకెలాగ తెలుసునూ?"

"అంత అనుమానంగా, ఆశ్చర్యంగా ఆ పెద్దకళ్ళు ఇంకా పెద్దవిచేసి అడక్కుమరి నా ఆలోచనలు మరోలాగ పోతాయి"

"అదుగో! బట్టలు నలిపేకండి మరి. అయినా, అడిగిన ప్రశ్నకి జవాబు చెప్పక ఈ వేషాలూ వర్ణనలూ ఏమిటీ?"

"చూడూ! బయట ఎంత వర్షం పడు

## ఆక్సిజన్

ఏ కవిత్వమూ
ఈ చట్టాల్ని తిరగ రాయించదు.
ఈ శాసనసభ్యుల్ని సీట్లలోంచి
పడదోయదు
జిల్లెల్లో లంచాల్ని కక్కించదు.

నువ్వూ, నేనూ
ఈ ప్రపంచాన కవులందరూ
కలం దించకుండా అవిరామంగా
రాసినా
ముదిరిన ఈ క్యాన్సర్ తగ్గదు.
ఈ బుల్లెట్ జుయ్యిన తిరోగమించి
దాన్ని తయారుచేసినవాణ్ణి దూసుకు
పోదు.

అయినా—నాకు తెలుసు:
ఈ ప్రపంచం పైనెవడో దేవుడు
చేసిన
తప్పు కాదని—
తప్పు మనదేనని.

అయినా—మనం కవిత్వం రాస్తాం
ఆకులు ఆక్సిజన్ని వొదిలినట్టు—
మరి— మనం శ్వాసించాలి కదా.

మూలం : శ్రీమతి ఎరీకా జోంగ్
అనువాదం : స్మైల్

తూందో ! ఈ వెచ్చటి గదిలో మనిద్దరం. కాస్త దగ్గరికి తీసుకుంటే అలా ఉపన్యాసం ఇవ్వడం ఏమిటి ?"

"అవన్నీ అలా వొదిలి. పార్వతి గురించి ఎలాగ తెలిసిందో చెప్పండి."

"చెప్పుకో !"

"నాకేమీ దివ్యదృష్టిలేదు .... అయినా, మీరు ఎప్పుడు ఎక్కడ ఏంచేస్తారో నాకెప్పుడూ తెలీదు. అలా తెలుసుకునే ప్రయత్నం చెయ్యనూలేదు ...."

"అంత పెద్ద కళ్ళు వున్నప్పుడు ఎంతో




ప్రయత్నం చెయ్యక్కర్లేకుండానే తెలుస్తాయి విషయాలు."

"మను చరిత్ర నేనూ చదివేనులెండి.. మాట తప్పించకండి !"

"పార్వతి గురించేనా ?"

"మరేమిటి ? అమెరికా ఎలక్షన్లని గురించి అడిగేనా ?"

"అక్కడ ముగ్గురు ఉన్నారు...."

"ఎక్కడా ?"

"అమెరికాలో కార్టరూ, రీగనూ, అండెర్సన్ ...."

"పార్వతి మాట చెప్పండి ."

"ఆవిడ ఆ లిస్టులో లేదు."

"అలాగ నవ్వకండి. నేనడిగింది— ఆవిడ పూర్వం ఎలాగ వుండేదో మీకెలాగ తెలుసు ? అని - అదుగో అంత దగ్గిరగా రాకండి.... నో !....వొదలండి. అవన్నీ తరవాత .."

"చాలా పట్టుదలవున్న మనిషివి కారదూ! నీకంతా చెపానుకాని. కొంచెం .... ఇలారా, గుడ్. మరికొంచెం ప్లీజ్ !"

"ముందర చెప్పండి శ్రీరామచంద్ర మూర్తిగారూ !"

"నామీద నీకు అనుమానమా కారదూ!"

# రాజకీయం

ఈ గది వెచ్చగా వుంది
ఇందులో జీవితం మరీ రుచ్యంగా వుంది

బాధల్లేవ్ – బాదరబందీ ల్లేవ్
శాసనాలీ గది గోడల్ని బద్దలు చెయ్యలేవ్
శాసించేవాళ్ళు ఈ గది లోపల వినమ్రతతో బానిసలు
శాసింపబడేవాళ్ళు ఈ గది అవతల నిత్యం కొట్టాలి
సలాములు

లేకుంటే వాళ్ళ జీవితం చిరిగిన అరిటాకు
కాకుంటే నెమిలి ఉమ్మేసిన తమలపాకు

అవును, ఈ గది వెచ్చగా వుంది
ఇందులో జీవితం మరీ రుచ్యంగా వుంది

భయం లేద్ – భయపడాల్సిన ఇబ్బంది లేద్
చట్టం ఈ గది గోడల్ని తాకలేద్
చట్టాన్ని నిర్మించేవాడు ఈ గదిలో తాబేదారు
చట్టాన్ని ఎదిరించే ఈ గది కవతలివాడు పుండాకోరు
లేకుంటే వాడి జీవితం చుట్టూ రొచ్చు
కాకుంటే వాడి మెడకే పడుతుంది ఉచ్చు

అందుకే, ఈ గది వెచ్చగా వుంది
ఇందులో జీవితం మరీ రుచ్యంగా వుంది

కానీ

ఈ గది కవతల జనం మరుగుతోంది
స్లోగన్లూ, ఆర్డినెన్సులూ
సమిధలై
జనం రగులుకొంది

పర్మిట్లూ, బామ్మర్దులూ
పడుచు పెళ్ళాలూ, కాంట్రాక్టులూ
ఈ గది లోపల రండాచోరు బ్రతుకులూ
ఈ గది కవతల తమ లం.... టెక్కులూ

జనం కళ్ళు తెరుచుకుంటున్నాయ్
జనం పిడికిళ్ళు బిగుసుకుంటున్నాయ్

ఏమిటి ?!
ఈ గది వేడిగా వుంది
ఇందులో జీవితం ఇలా ఉడుకుతోంది

ఈ గది చుట్టూ కరెంటు తిన్న ఇనప గోడలా చట్టాలు
ఈ గది కాపలా కాస్తున్న శాస్త్రాల యంత్రాలు
ఉచ్చులై

ఏమిటిది !!??

జనం ముందుకు దూకుతోంది
ఈ గది గోడలు కరుగుతున్నాయ్
ఈ గది లోపల ఆవిర్లు ఉడుకుతున్నాయ్
బాబోయ్
ఈ గది మండుతోంది.

—భైరవయ్య

---

"కారటేం. ఇప్పటిదాకా ... అదుగో, అదే వొద్దన్నాను. ఇంక మీరు చెప్పక పోతే వెళ్ళి తలుపులేసుకుని పడుకుంటాను"

"అలాటిపని చెయ్యకు".

"ఆ నవ్వు....నాకు వొళ్ళు మండు తోంది తెలుసా ? చెప్తారా, చెప్పరా ?"




"సరే. వాళ్ళ డ్రాయింగ్ రూమ్‌లో పెద్ద ఫొటోవొకటి వుంది. అవునా ?"

"అవును... అదా?.... పెళ్ళి ఫొటో !"

"అదీ ! అందులో చూస్తే ఆవిడ చాలా బాగుంది. ఇవేళ చూస్తే పాపం ! – అని నా ఉద్దేశం. ఈమాత్రం దానికి నువ్వు అనుమానంపడిపోయి ఎంత బాధపెట్టేశావూ !"

"ఓ !.... సారీ అండీ! – నేనూ బాధ పడ్డాను లెండి. అంతా క్వెట్స్- ఏం ?"

"ఏం కాదు."

"మరి ?"

"ఇప్పుడా క్వెట్స్ !"

"మోటమనిషి !.. పెరవి పెలా మండు తోందో చూడండి ! మీకు బుద్ధిలేదు."

"అదీ నిజమే !"

"ఏం, అలా ఒప్పుకుస్నారు ?"

"ఏముందీ ? సినిమాకి వెళ్దామని బయల్దేరేం. వర్షం వొచ్చింది. ఇంట్లో

కూర్చున్నాం. ఈ మాత్రం వెచ్చటి బహుమానం ఇచ్చి పుచ్చుకునేసరికి ఇన్ని దయలాగులు. బుద్ధివున్న మాటేనా ?.... గుడ్. ఎంతో చక్కగా నవ్వుతావు నువ్వు !"

"మీరూ ఏం తక్కువ కాదులెండి. అయినా థేంక్స్"

"ఆ చిరునవ్వుకే లొంగిపోయి నిన్ను చేసుకున్నాను...."

"పాపం! కాకపోతే అబ్బాయిగారికి మంచి కట్నంతో పిల్ల దొరికేది!"

"కాదామరి! మా మామ లక్ష రూపాయ లిస్తానన్నాడు....ప్రతి పండగకీ వెళ్ళి అలుడిలాగే సేవలు చేయించుకునే వాడిని. పాపం అతనికి ఈ పెళ్ళి చూసి బలే కోపం వొచ్చింది...."

"అవునట....మీ చెల్లి చెప్పింది."

"దానికి వాగుడు మహ యెక్కువ."

"అవునవును. అందుకే కామాక్షి గురించి అలా చెప్పింది."

"ఏం చెప్పింది?"

"అదే .. మీ రిద్దరూ తిరిగిన దంతాను. సినీమాలూ, షికార్లూ - నాటకాలూ, హాస్యాలూ...."

"మామకూతురుకదా ! నా దగ్గర చనవు ఎక్కువ మరి !"

"మీకు మరీ తక్కువలాగ !"

"అదేం కాదులే .. అయినా, పాపం! నేనంటే ఎంతో ఇది దానికి."

"బావకదా !.. కాబోయే భర్త మరీ!.. ఏమండీ ?.... మీరు అంతటితో ఆగేరా?.. లేక .. కాబోయేదిగదా.... అని...."

"అలా మారంగా వెళ్ళిపోకు !"

"దుపుడికి దూరంగా వుండాలిట. మా నాయనమ్మ చెప్పింది."




అటుదివ్వె, యిటుదివ్వె,
నడుమ అందము నవ్వె !

టి వి యస్. మూర్తి, తెనాలి

"మరిచిపోతున్నావు. మీ అమ్మమ్మ చెప్పింది.... నాయనమ్మ — నాదీ !"

"ఏం ? ఇంకెవరికీ వుండరా నాయనమ్మలు ?"

"ఉండొచ్చు. కాని, మా నాయనమ్మ వేరు...."

"ఇద్దరూ చచ్చి స్వర్గాన వున్నారు. కానీ అదిగో అదే వొద్దు....అలాగ జిర గండి కామాక్షిమాట చెప్పండి."

"దానికేం ? హాయిగా డాక్టరుని కట్టుకుని సుఖపడుతోంది....నేను జ్ఞాపకంకూడా రాను."

"మీరు బాధపడుతున్నారులా ఉంది."

"నువ్వనుకునె బాధకాదులే.... కామాక్షి ఒట్టి అమాయకురాలు.... నామీద మనసు పెటుకుంది— దుఃఖపడిందని బాధ.... అంతే."

"అయినా ఉత్తరాలు రాస్తూనే ఉందిగా! మరిచిపో లేదని నిట్టూర్పు ఎందుకూ ?"

"అలాటి మరిచిపోడంకాదులే.... మా స్నేహంలో ఒక తీపి ఉండేది. దాని ఉత్తరాలు చూశావుగా అంతా ఆ శ్రీవారి మయం...."

"మీరు- కామాక్షినే చేసుకోవాల్సింది"

"కిందటివారంతో నా పెళ్ళిఅయి సంవత్సరం నిండింది. నీ సలహా కొంచెం ఆలస్యంగా వొచ్చిందని అనుమానంగాఉంది."

"చాల్లెండి. గవర్న మెంటుభాష నామీద వుపయోగించకండి "

"మరి నువ్వంత దూరంగా కూర్చుంటే ఏం చేసేది?"

"కాఫీచేసి తెస్తాను. అప్పటిదాకా మీ మాజీ ప్రియురాండ్రని గురించి ఆలోచిస్తూ కూర్చోండి."

"వొద్దులే "

"ఏమిటి ?"

"రెండూను-కాఫీ, ఆలోచనలూను. అయినా, నాకు మాజీ ప్రియురాళ్ళెవరూ లేరులే.... అంత ఆకర్షణ నాలో యేమీ లేదు ..."

"అలాగా! వుంది అనుకుని నేను మోసపోయానన్న మాట"

"హూ ర్ గర్ల్! నీకు వోదార్పు కావాలి!"

"అయ్యో శ్రీరామచంద్రమూ రిగారూ మీ వోదార్పు వొద్దు .. అరే దీపాలు పోయాయి-ఎలా ?"

"అయితేనేం ? బయట వర్షం. మధ్య మధ్య మెరుపులు. నువ్వూ, నేనూ. మనకి దీపాలెందుకు ?"

"కవిత్వంవొస్తోంది మాస్టారికి; ఏమిటి సంగతి?"

"నువ్వు.... నీ పేరులోనే కవిత్వం ఉంది. శారద....విశారద....అలా.'

"ఎవరో ఈ మాటలు అన్నారని జ్ఞాపకం"

"మానాయనమ్మకాదులేమీ మోహన్ !"

"మోహన్; అతను మీకెలా తెలుసు?"

"ఉలిక్కి పడ్డావేం?....అతని కవిత్వం జ్ఞాపకంవొచ్చా?"



"మెరుపుకి తుళ్ళిపడ్డాను - అంతే.... అయినా, అతను అనవసరంగా వెంట పడ్డాడు.... స్నేహం అంటూ ... మంచివా డిలాగ కనిపించితే. ఎప్పుడైనా మాట్లాడే దాన్ని అంతే...."

"అతను మంచివాడేనా ...."

"ఏమో: నాకేం తెలుసు?.... అయినా, అతను మీకెలా తెలుసు?"

"అంత సీరియస్ అయిపోకు శారదా!"

"నేనేం సిరియస్ అయిపోలేదు. మీ నవ్వుచూసి వొళ్ళు మండుతోంది - అంతే"

"నీ నవ్వు చూడక నాకు బాధగా ఉంది. ఒక్కసారి నవ్వు."

"అదేం ఎలెక్ట్రిక్ దీపమా, స్విచ్చి వేసే లైటులాగా చిరునవ్వు రాడానికి?"

"కరెంటు లేదుగా?"

"అదంతా వొదిలెయ్యండి. అతనెలాగ తెలుసును?"

"తెలుసులే, ఎలాగైతేనేం?"

"చెప్పండి... "

"గొంతులో ఆ జీర ఏమిటి?... బయట వర్షం చాలులే, ఇక్కడ వొద్దు" "ప్లీజ్"

"సరే.... గొప్ప విషయం ఏమీలేదు. నిన్నూ అతన్నీ మీ ఊరి పార్కులో చూశాను"

"ఎప్పుడు?"

"ఒక సాయంత్రం. మీ ఊరు క్యాంపు వొచ్చి సాయంత్రం పనిలేక పార్కుకి వచ్చాను- అక్కడ"

"చూసి?"

"ఈ అమ్మాయి చాలాబాగుంది. ఎంతో చక్కగా నవ్వుతుంది.... కళ్ళు ఎంతో పెద్దవిగా- బాపూ బొమ్మలాగా వుంది.... అనుకున్నాను",

"అంతేనా?"

"అంతేనా!.... నీ ఎడ్రస్ సంపాదించాను...."

"ఎలా?"

"సింపుల్! రోడ్డుమీద ఒక అబ్బాయిని అడిగాను... నిన్ను వర్ణించి అతను నిన్ను గురించి అంతా చెప్పేశాడు ఆ తరవాత పెళ్ళిళ్ళ పేరయ్యగారూ, సంబంధాల శంకర శాస్త్రిగారూ.... నువ్వూ నేనూ.... శుభం".

"నిజంగా అంతేనా?"


"నా పేరు తెలుసుగా అబద్ధా లాడతానా?"

"నామీద అపోహ పడలేదా?"

"లేదు. పడితే. నీ వెనకాల యెందుకు పడతాను?"

"అతని కవిత్వం...."

"ఓ! అదా! శారదా! అందాల చందాల విశారదా ఆనంద దీపాల నా శారదా! అదేనా?"



''దిగివచ్చే దీపకాంతి''
మారేమండ శ్రీనివాసరావు, శ్రీశైలం

"అవును."

"మీ కాలేజీ మేగజైన్‌లో వుందిగా?"

"అది మీ కెక్కడిది?"

"నీ రూమ్‌లో దొరికింది."

"నా రూమా?"

"అదే. మా అత్తవారింట్లో నువ్వు నిద్రపోయేగది. ఇంకెక్కడా ఖాళీ లేక కాబోలు పెళ్ళికాగానే నన్ను అక్కడే నిద్రపొమ్మన్నారు...."

"పోకిరి మనిషి మీరు...."

"ఛా నేను నిద్రపోలేదుగా!"

"అలాగా నాకు తెలీదులెండి"

"ఎలా తెలుస్తుంది....అసలు ఆ రాణికి ఒళ్ళు తెలిస్తేగా"

"అలా మాట్లాడితే వెళ్ళిపోతాను"

"గదిలోకా? తలుపులెయ్యకు"

"మళ్ళీ తియ్యగా మాట మార్చేస్తున్నారు మీరిగారూ! ఆ కాలేజీ మేగజైన్ మాట చెప్పరండి. ఎలా దొరికింది?"

"మీ రాకకోసం ఎదురు చూస్తుంటే నిద్ర రాకుండా చదవడానికి ఆ టేబిల్ మీద ఉన్న పుస్తకం తీశాను. అది... అయినా, ఆ రోజు గంటన్నర ఎందుకు పట్టింది?"

"అంతా హాస్యమే మీకు"

"కాదు నవ్వు తియ్యటి బాధ."

"అప్పటిమాట చెప్పడంలేదు...."

"ఎప్పటిమాటా?"

"అదే ఆ రోజు...."

"ఆ రాత్రి ఏం?"

"సరేలెండి. ఇప్పటి మాట....మీ చిరు నవ్వు చూస్తోంటే...."

"వొళ్ళు మండుతోందా?"

"లేదండీ .. పన్నీటి జల్లులాగా ఉంది"

"నాకూ అలాగే వుంది...."

"అవునండి. బయటగాలి ఎక్కువై మీ మీద వర్షం జల్లు పడుతోంది"

"నువ్వొచ్చి రక్షించు"

"మీరే జరిగి కూర్చోండి.... అదుగో నా పువ్వులన్నీ నలిగిపోయాయి...."

"నలగనీ. అందుకేగా అవి. అలా నలగకపోతే వాటికీ, పెటుకున్న అమ్మాయికీ కూడా సార్థకత లేదు"

"మీకు నిజంగానే కవిత్వం వొచ్చును"

"నిన్ను చూస్తేనే వొస్తుంది"

"థాంక్స్"

"నాకే కాదు...."

"మళ్ళీనా?"



"పోనీ వొద్దులే.... ఒకసారి ఒక కవిత రాసి అచ్చువేయిస్తాను, అప్పుడు తెలుస్తుంది నీకు."

"ఏం తెలుస్తుంది ?"

"నేనెంత మంచి కవినో ....నీ పుట్టిన రోజుకి ఆ కవిత కానుకగా యిస్తాను."

"అలాగే! చవకగా జరిపించేద్దామనుకుంటున్నారులా వుంది"

"కనిపెట్టేశావూ ?"

"లేకపోతే ?.... నా పుటినరోజుకి నెల వుందింకా. రేపే మీరు పుట్టినరోజు మరిచిపోయారా ?"

"నువ్వు చెప్పకపోతే మరిచిపోయి వుండేవాడిని."

"కిందటిసారి ఢిల్లీ వెళ్ళిపోయారు."

"అయినా నీ బహుమతి అందించిగా .. ఆ ఖరీదైన ఉంగరంకన్నా నీ తియ్యటి ఉత్తరం వచ్చింది నాకు."

"ఆమాట.... ఫోన్‌లో చెప్పేరు "

"అదిగో దీపాలొచ్చాయి....అరే ఆ కన్నీ రేమిటి ? ఏమన్నాను ?"

"చాలాను........అదేం ఏడుపు కాదు లెండి ..."

"ఒటి మంచిదానివి నువ్వు. కమాన్. కళ్ళు తుడవనీ ....గుడ్."


"పొడరంతా తుడిచేశారు"

"అందుకే ఇంకా బాగున్నావు.... నిరూపించేదా? ...."

"వొద్దులెండి- అదిగో ....మరీ చిలిపి మనిషి అయిపోయారు మీరు"

"అంతా నీవల్లే. అయినా, అయినా రేపు నా పుటినరోజు కదా ఇది ఒకటో చిన్న ఎడ్వాన్సు"

"ఏం చాలదా?"



''ముగ్ధ దీపిక"

ఈశ్వర్, కాకినాడ

"చాలదు...."

"ఏమిటంత ఆలోచన"?"

"ని గురించే"

"ఏమిటదీ?"

"రేపు బహుమతి ఏమిస్తావని"

"తెలుసుకోవాలని వుందా ?"

"చాలాను ...."

"ముందు చెప్పకూడదు"

"ఫరవాలేదులే. అర్ధరాత్రికి ఇంకా ఎన్నో గంటలు లేవుగా"

"అయినాను.... ఇన్నాళ్ళనించి దాచాను ....మిమ్మల్ని సర్ప్రైజ్ చేద్దామని.... ఇప్పుడు చెప్పేస్తే ఎలా?"




"నీ ఇష్టం. చెప్పకపోతే రాత్రంతా నిద్రపోను, కష్టం అంతా నీకే"

"మీరు అంతపనీ చేస్తారు, రేపు సెలవు కూడాను"

"అందుకే, చెప్పు ...."

"అయినా.... మీకు ఏం ఇచ్చేది?.... అని చాలా ఆలోచించాను.... తెగలేదు"

"మంచిపని అయింది"

"నిజమే.... మీరు చెప్పండి ఏం కావాలి మీకు ?"

"నువ్వు"

"అది కొత్తగా అడగక్కరలేదుగా"

"పోనీ. ఒక చిరునవ్వు....గుడ్ "

"చాలా?"

"చాలదు. రెండో చిన్న అడ్వాన్సు."

".... ...."

"థేంక్స్: ఇంకా ఏమిస్తావు?"

"చెప్పుకోండ"

"చిన్న క్లూ ఇయ్యి ...."

"ఇచ్చేనుగా; రెండు నెలలనించి రహస్యంగా ఉంచానని?"

"అది క్లూ కాదు"

"అయినా, రేపిచ్చేదికాదు మీరు ఎదురు చూడాలి...."

"ఎంతకాలం?"

"మహా .... ఆరు నెలల పైచిలుకు...."

"అంతకాలమే?"

"మరి? ఇలాటి బహుమానాలు అనుకోగానే వొచ్చేస్తాయా? ....నాలాటివాళ్ల కోరికలన్నీ తీర్చాలని మీ నాయనమ్మ చెప్పలా? మా అమ్మమ్మ చెప్పింది లెండి...."

"శారదా!"

"ఊపిరి తీసికోనివ్వండి...."

"ఏం కావలిస్తే అది తీసుకో.... ఏం? ... మరి పేరేమిటి పెడదాము?"

"అప్పుడే ఆ ఆలోచన యెందుకండీ?"

"ఆలు వుంది. అన్నీ వున్నాయి.... ఇంక పేరొక్కటే కావాలి."

"మా అమ్మమ్మ పేరు పెడదాం."

"ఒద్దు. మా నాయనమ్మ పేరు."

"కాని-వాడు మగాడయితే ?"

"గొప్ప ప్రశ్నవేశావు....నేను ఆలోచిస్తూ వుంటాను. నువ్వెళ్ళి కాఫీ తే. వేడిగా, స్ట్రాంగ్‌గా...."

"సరే. బాగా ఆలోచించండి."

"ఆ కిటికీ వేసేస్తాం ? జల్లు రావడం లేదుగా."

"ఎదురింటి శ్యామల మళ్ళీ కిటికీలో కూర్చుంది. అందుకని .... నవ్వండి నా కేం ? మీరు యెంత నవ్వితే అంత బాగుంటారు."